ఆదర్శనీయుడు సర్వాయి పాపన్న

- ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి
- సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో వక్తలు

కలెక్టరేట్, ఆగస్టు 18 : బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శనీయుడని కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న 374వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి వీరుడు సర్వాయి పాపన్న అని కీర్తించారు. సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని పేర్కొన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి, పాపన్న చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్‌డీవో కుందారపు మహేశ్వర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాశ్, సమాచార, పౌరసంబంధాల శాఖ ఇంజినీర్ సిహెచ్.కొండయ్య, పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాంనగర్, ఆగస్టు 18 : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీవోకు చెందిన మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యానగర్ ఆగస్టు 18: కరీంనగర్‌లోని మానేరు వంతెన వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్, చంద్ర, బండారి గాయత్రి, పాదం శివరాజ్, కొమురె రవీందర్‌రెడ్డి, రవి, గోపాల్, అడిశెల రాజు, గుర్రం సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, ఆగస్టు 18: నగరంలోని బీఎస్పీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిషాని రామచంద్రం పూలమాల వేసి నివాళులర్పించారు. మొట్ట మొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, అంజయ్య, సత్యనారాయణ, సంపత్ పాల్గొన్నారు.

సైదాపూర్, ఆగస్టు 18: తొలి తెలంగాణ బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పాపన్న గుట్టల్లోని పాపన్న విగ్రహం వద్ద, మండలకేంద్రంలో, దుద్దనపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్, గౌడ సంఘం నాయకులు పైడిపల్లి రవీందర్, బొమ్మగాని రాజుగౌడ్, పైడిమల్ల తిరుపతిగౌడ్, గోపగోని నవీన్‌కుమార్, నాయకులు మిట్టపల్లి కిష్టయ్య, గుండారపు శ్రీనివాస్, ఊసగోయిల రాఘవులు, పోలు ప్రవీణ్‌కుమార్, లంకదాసరి మల్లయ్య, రచయిత మండల జంపయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

సైదాపూర్: సర్వాయిపేట కొమ్ముగుట్ట వద్ద పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 18: పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందాల రాజుగౌడ్, పెరుమండ్ల సదానందం గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, మాటూరి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి రాజమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట, ఆగస్టు 18: జమ్మికుంట పట్టణంలో పాపన్న విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్థానికులకు పంచారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట, ఆగస్టు 18: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్, దేవేందర్, మొగిలి, సదయ్య, రవీందర్, తిరుపతి, సదానందం, రమేశ్, రాజయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

రామడుగు, ఆగస్టు 18 : మండలంలోని గోపాల్‌రావుపేట, గుండి, రామడుగు, వెలిచాల, వెదిర తదితర గ్రామాల్లో గౌడసంఘాల ఆధ్వర్యంలో పాపన్న జయంతిని గీతకార్మికులు ఘనంగా జరుపుకొన్నారు. గోపాల్‌రావుపేటలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహానికి స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు కొండ వెంకటయ్య గౌడ్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని గీత కార్మికుల సంఘ భవనంలో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయా గ్రామాల గౌడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గంగాధర, ఆగస్టు 18: మండలంలోని బూరుగుపల్లి, నారాయణపూర్, ఆచంపల్లి గ్రామాల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, నాయకులు దూలం శంకర్‌గౌడ్, దూలం ఆంజనేయులు, దూలం లింగగౌడ్, దూలం బాలాగౌడ్, గర్వందుల పరశురాములు, బొంగాని శ్రీనివాస్, గడ్డం శ్రీను, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వీణవంక, ఆగస్టు 18: మండల కేంద్రంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు తిప్పని సమ్మయ్య ఆధ్వర్యంలో పాపన్న జయంతి నిర్వహించగా, కోర్కల్‌లో గౌడ సంఘం గ్రామాధ్యక్షుడు పూదరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాళలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజారంగౌడ్, మండల ప్రధానకార్యదర్శి పైడిమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నల్లగోని రమేశ్, కోర్కల్ గ్రామ ఉపాధ్యక్షుడు పూదరి రమేశ్, కోశాధికారి సతీశ్, ముఖ్య సలహాదారు పూదరి కొమురయ్య, కొండల్‌గౌడ్, సంపత్‌గౌడ్, కృష్ణగౌడ్, అనిల్‌గౌడ్, మోహన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, ఆగస్టు 18; మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా నాయకుడు ఎస్ఎల్ గౌడ్, మండల నాయకులు ముంజ ప్రకాశ్, బుర్ర తిరుపతి, ముంజ వెంకన్న, సుధగోని శ్రీనివాస్, గుడాల సంపత్, తాళ్లపల్లి సంపత్, తోడేటి శ్రీనివాస్, పూదరి వేణు, రంగు శ్రీధర్, సమ్మయ్య, లింగంతో పాటు వివిధ పార్టీల నాయకులు మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, చిట్టిమల్ల రవీందర్, బెజ్జంకి లక్ష్మణ్, ఎండీ సర్వర్ పాషా, బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్, ఆగస్టు 18: శ్రీనివాస్‌నగర్‌లో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు బండి చంద్రయ్య గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గంగాధర: బూరుగుపల్లిలో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక పాపన్న

సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, నాయకులు

కార్పొరేషన్, ఆగస్టు 18: గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కొనియాడారు. పాపన్న జయంతి సందర్భంగా స్థానిక మానేరు బ్రిడ్జిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నదన్నారు. బడుగు బలహీన వర్గాల ధీరత్వాన్ని ఆయన చాటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీర్ల వెంకటేశ్వర్ రావు, నాగరాజు, దూలం సంపత్ గౌడ్, సాయికృష్ణ, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, గౌడ సంఘం నాయకులు

తెలంగాణచౌక్, ఆగస్టు 18: బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటాలు చేసిన యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. అల్లునూర్ బ్రిడ్జి మీద గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నర్సయ్య గౌడ్, కలర్ సత్తన్న గౌడ్, తిరుపతి గౌడ్, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

పోరాటయోధుడు సర్వాయి పాపన్న: మేయర్ సునీల్‌రావు

రేకుర్తి చౌరస్తాలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్ట మొదటి బహుజన పోరాట యోధుడని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు కొనియాడారు. పాపన్న జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు పాలకవర్గ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని రేకుర్తి చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పోరాట యోధులను స్మరించుకోవడం అంటే వారు చూపిన త్యాగాలను స్మరించుకోవడం అన్నారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సుధగోని మాధవీ కృష్ణగౌడ్, ఎదుర్ల రాజశేఖర్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, భూమా గౌడ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న కోట అభివృద్ధికి నిధులు

సైదాపూర్, ఆగస్టు 18: సర్వాయిపేటలోని సర్వాయి పాపన్న కోట, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి విడుతలో టూరిజం శాఖ ద్వారా రూ.4.70 కోట్ల నిధులు కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపారు.

కరాటేలో కాట్నపల్లి వాసి సత్తా

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జపాన్ బ్లాక్‌బెల్ట్ ఫస్ట్ డిప్లొమా సర్టిఫికెట్, జపాన్ మెంబర్‌షిప్‌ను అందుకుంటున్న సుంకె రాజు

చొప్పదండి, ఆగస్టు 18 : కాట్నపల్లి గ్రామానికి చెందిన సుంకె రాజు అంతర్జాతీయ జపాన్ కరాటే బ్లాక్‌బెల్ట్ ఫస్ట్ డిప్లొమా సర్టిఫికెట్‌తో పాటు జపాన్ మెంబర్‌షిప్‌ను పొంది సత్తా చాటాడు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జపాన్ కరాటే అసోసియేషన్ ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించిన ఇండియా 16వ జాతీయ వానకాల ప్రత్యేక శిక్షణ తరగతుల్లో సుంకె రాజు పాల్గొన్నాడు. దీనిలో భాగంగా మాస్టర్ షిహాన్ టకుయా టానియామ చేతుల మీదుగా జపాన్ బ్లాక్‌బెల్ట్ ఫస్ట్ డిప్లొమా సర్టిఫికెట్, జపాన్ మెంబర్ షిప్‌కార్డును అందుకున్నాడు. ఈ కార్యక్యమంలో ఇండియా చీఫ్ ఫిహాన్ ఆనంద రత్న, సౌత్ ఇండియా చీఫ్ సెన్సాయ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్, సోములుగౌడ్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వారికే రక్షణ లేకుంటే ఎలా?

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 18: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సొల్లు బాబు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వైద్యులకు రక్షణ లేకపోవడం అవమానకరమన్నారు. పనిచేసే చోటనే రక్షణలేకపోతే సేవ ఎలా చేస్తారని ప్రశ్నించారు.

చిరువ్యాపారికి చేయూత

విద్యానగర్, ఆగస్టు 18: వాసవీ క్లబ్ కట్టరాంపూర్ ఆధ్వర్యంలో ఓ చిరువ్యాపారికి చేయూతనందించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద రాగి జావ విక్రయించే చిరు వ్యాపారి శ్రీకాంత్‌కు ఆదివారం తోపుడు బండిని వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీ అక్కినపల్లి నాగరాజు, జెడ్‌సీ జిల్లా వేణుగోపాల్, క్లబ్ అధ్యక్షుడు బొడ్ల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిల్లా చంద్రశేఖర్, కోశాధికారి కొల్లూరి హరిప్రసాద్, పైడ రవి, నగునూరి సుధాకర్, వాసవీ క్లబ్ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ విఫలం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

గన్నేరువరం, ఆగస్టు 18: రైతుల రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కొర్రీలు పెట్టి రాష్ట్రంలో లక్షలాది మందికి రుణమాఫీ చేయలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతాంగాన్ని దగా చేసిందన్నారు. ముఖ్యంగా గత కేసీఆర్ ప్రభుత్వంలో లక్ష రుణమాఫీకే 36.68 లక్షల మంది రైతులు ఉంటే, ఇప్పుడు రెండు లక్షల మాఫీకి 22.37 లక్షల మంది ఉన్నట్లు తేల్చారని, దాదాపు 14.31 లక్షల మంది ఏ విధంగా తగ్గిపోయారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నెల 20న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రైతు రుణమాఫీ కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, కరివేదా మహిపాల్ రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి పరశురామ్ గౌడ్, విరగోని వెంకటేశ్, ఉపాధ్యక్షులు మునిగంటి సత్తన్న, మచ్చ బాలరాజ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు భామండ్ల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గుడెల్లి మల్లేశం, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నగరంలో దుండగుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

తిమ్మాపూర్: రామకృష్ణ కాలనీలో ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న మహిళలు

దుండగులను ఉరితీయాలి

తిమ్మాపూర్, ఆగస్టు 18: కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డ రేపిస్టులను ఉరితీయాలంటూ రామకృష్ణకాలనీ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వీరి ర్యాలీకి వివిధ పార్టీల నాయకులు ఎడ్ల భూంరెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, దావు సంపత్ రెడ్డి, గుజ్జుల ప్రణీత్ రెడ్డి తదితరులు మద్దతు పలికారు. కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు ఆవుల రాధ, మహిళలు వేములవాడ పుష్ప, ఆవుల అనిత, చెవుల మణెమ్మ, గాండ్ల మంజుల, ఆసిరి ప్రేమలత, అనిత పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

తెలంగాణచౌక్, ఆగస్టు 18: కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ (వైద్య విద్యార్థిని)పై లైంగిక దాడి చేసి కిరాతకంగా హతమార్చిన దుండగుల దిష్టి బొమ్మను ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణచౌక్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోగులకు సేవ లందించాల్సిన డాక్టర్‌ను కిరాతంగా హత్య చేసిన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య, సహాయ కార్యదర్శులు రోజారాణి, రజిత, స్వర్ణలత, స్పందన పాల్గొన్నారు.

జమ్మికుంట: కాకతీయ పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు


హుజూరాబాద్ టౌన్: కాకతీయ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనాలు

జమ్మికుంట, ఆగస్టు 18: పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 2003-04 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులంతా 20ఏళ్ల తర్వాత ఆదివారం స్థానిక వినాయక గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యను అందించిన కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్‌రావు, విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు ప్రభాకర్, విజయభాస్కర్, శ్రీనివాస్, లక్ష్మణ్, భాస్కర్, వీరప్రసాద్, రాజేందర్, శ్రీనివాస్‌రావు, కొండల్‌రెడ్డి, రాజు, ప్రవీణ్ తదితరులకు పూలుజల్లుతూ స్వాగతం పలికారు. అందరినీ ఘనంగా సన్మానించారు. గురువులతో ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థులు, అనంతరం జరిగిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా.. ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థులు బోళ్ల అరుణ్, రంజిత్, సత్యనారాయణరెడ్డి, రమేశ్, స్రవంతి, స్వాతి, సుప్రియ, రాజు, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 18: పట్టణంలోని కాకతీయ కళాశాలలో పూర్వ విద్యార్థులు (1999-2001 బైపీసీ) సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. 25 ఏళ్ల క్రితం కష్టపడి చదివాం కాబట్టే ఇప్పుడు ఉన్నతస్థితిలో ఉన్నామని గుర్తుచేసుకున్నారు. ఆటపాటలు, స్పీచులతో అలరించారు. కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు సమ్మయ్య, ప్రభాకర్ రావు, మొండయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, రమణారెడ్డి, వెంకటాచారి, మండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

కలెక్టరేట్, ఆగస్టు 18 : నేడు జరుగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పరిపాలన పరమైన కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నామని, జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వధూవరులతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తదితరులు

జమ్మికుంట, ఆగస్టు18: మున్సిపల్ పరిధిలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్లు రాజేశ్వర్‌రావు, రాధిక-శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులున్నారు.

శుభకార్యానికి ప్రముఖుల హాజరు

గంగాధర, ఆగస్టు 18: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఆదివారం మాజీ ఎంపీపీ శ్రీరాం మధుకర్, శ్వేత దంపతుల కూతురు మహాలక్ష్మి కేశఖండన కార్యక్రమం జరుగగా, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాధవి దంపతులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డెడ్ బాడీ ఫ్రీజర్ వితరణ

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గ్రేటర్‌కు బాడీ ఫ్రీజర్‌ను అందజేస్తున్న నలమాచు శ్రీనివాస్

విద్యానగర్, ఆగస్టు 18 : లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గ్రేటర్ ఆధ్వర్యంలో డెడ్ బాడీఫ్రీజర్‌ను లయన్ నలమాచు శ్రీనివాస్ ఆదివారం కరీంనగర్‌లో ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. ఆయన తన తల్లిదండ్రులైన మణెమ్మ- లక్ష్మయ్య జ్ఞాపకార్థం రూ.60వేల విలువైన డెడ్ బాడీ ఫ్రీజర్‌ను సమకూర్చారు. ఈ డెడ్ బాడీఫ్రీజర్ అలకాపురి శ్మశాన వాటికలో ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మల్టీపుల్ చైర్మన్ హెచ్ రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, ఉప గవర్నర్ కోదండరాం, బద్రేశంతో పాటు క్లబ్ ప్రెసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పద్మశాలీ సంఘం ఎన్నికలు

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 18: పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో ఆదివారం రాష్ట్ర పద్మశాలీ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు జమ్మికుంట పట్టణం, ఇల్లందకుంట, వీణవంక, కేశవపట్నం మండలాల నుంచి పద్మశాలీలు పెద్ద ఎత్తున వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నాయకులు చిలకమర్రి శ్రీనివాస్, సంగెం సత్యనారాయణ, ఇప్పలపెల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, కూరపాటి రామచంద్రం, తదితరులు ఎన్నికల నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు.

జీపీ ఓటర్ల జాబితా సవరణ షురూ

కరీంనగర్ రూరల్, ఆగస్టు 18: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రారంభించారు. ఒక వార్డుకు చెందిన ఓటర్లు మరో వార్డులో నమోదుకావడం, తదితర సవరణలు పూర్తి చేసి, సోమవారం మండల పరిషత్‌లో జాబితా అప్పగించాలన్న ఆదేశాలతో నగునూర్, బొమ్మకల్ గ్రామపంచాయతీల్లో ఆదివారం సిబ్బంది విధుల్లో తలమునకలయ్యారు. అయితే యుద్ధప్రాతిపదికన చేపట్టిన ఈ ప్రక్రియతో తప్పులు దొర్లే ప్రమాదం లేకపోలేదని పలు గ్రామాల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్త